నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 01, జూలై 2024 పేజీలు - 8


## గవర్నర్‌ను కలిసిన రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల ఫోరం



రాజాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ ఆదివారం రాజ్‌భవన్‌లో రాష్ట్ర తాజా మాజీ సర్పంచులు సంఘం తరుపున కలిసి గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు విడెదల చేయాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాల్సిందిగా ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు.

## చినుకు పడితే చిత్తడే...

## నరకయాతన పడుతున్న రెండు గ్రామాల ప్రజలు

- పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన పట్టించుకునే వారే లేరా..?

- ఇంకెన్నాళ్ళు నరకయాతన

- పోవడానికి వీలులేకుండా సింగారం నుండి పులిపల్లుల గ్రామాల మద్యన రోడ్డు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం నుండి పులిపల్లుల గ్రామాల మద్యన ఉన్న రోడ్డు నుండి నిత్యం వందలాది వాహనదారులు, ప్రజలు వారి అవసరాలకు జిల్లా కేంద్రానికి వెళుతుంటారు.కానీ ఈ రోడ్ వర్షాకాలం వచ్చిందంటే రెండు గ్రామాల నుండి వెళ్ళడానికి వీలు లేకుండా గుంతలు పడి వర్షపు నీటితో కోతలకు గురై అధ్వానంగా తయారు అయినది.పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన పట్టించుకునే వారే లేరా అని ప్రజలు, వాహన చోదకులు ప్రశ్నిస్తున్నారు. ఇంకెన్నాళ్ళు ఈ నరకయాతన అని విమర్శిస్తున్నారు. ఇక్కడి నుండి కనీసం ద్విచక్ర వాహనంలో వెళ్లాలంటే సాహసం చేయాల్సిందే అని కొంత మంది వాహనదారులు వాపోతున్నారు.ఇక కారు, ఆటో సంగతి సరేసరి. రోడ్డు సమస్య ఈనాటిది కాదు. గుంతలతో అర్ధరాత్రో, అపరాత్రో.. ఏదైనా ఇబ్బంది వస్తే రెండు గ్రామాల ప్రజలకు ప్రత్యక్ష నరకమే అని అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న రెండు గ్రామాల ప్రజలు మా రెండు గ్రామాలకు రోడ్డెప్పుడు అని ప్రశ్నిస్తున్నారు. ఇలా ఈ రెండు గ్రామాల ప్రజలకు సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు పడుతున్న బాధలు వర్ణణాతీతం. పోవడానికి వీలులేకుండా ఉన్న మట్టి రోడ్ ను కనీసం గుంతలు పూడ్చి ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని కొంత మంది వాహన చోదకులు కోరుతున్నారు.ఈ రెండు గ్రామాల నుండి కచలాపురం, పలివెల మీదుగా చౌటుప్పల్ వరకు చౌటుప్పల్ నుండి పలివెల, సింగారం మీదుగా నిత్యం చాలా మంది పనులు ముగించుకొని వాహన చోదకులు,ప్రభుత్వ ఉపాధ్యాయులు జిల్లా కేంద్రానికి వెళుతుంటారు.జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి సులువుగా ఉండే ఈ రోడ్‌ను పట్టించుకోని బిటి రోడ్ అయ్యేంత గుంతలు పూడ్చాలని వాహన చోదకులు వేడుకుంటున్నారు.

## కెమికల్ కంపెనీలో గ్యాస్ లీక్

### కార్మికులకు తీవ్ర అస్వస్థత



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నారాయణగిరిలోనీ సాయి తేజ డ్రగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీలో ఆదివారం గ్యాస్ లీక్ కావడంతో అక్కడ పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు మున్నాలాల్, పరమేశ్వర్, దేవశారన్‌లకు తీవ్ర అస్వస్థత గురయ్యారు. మున్నాలాలు ఊపిరి ఆడక పరిస్థితి విషమించడంతో అబ్దుల్లాపూర్ మెట్ 108 సిబ్బంది సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. మెరుగైన వైద్యం కోసం వనస్థలిపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి ఎస్సై భాస్కర్ రెడ్డి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.



## స్వామివారిని వేరువేరుగా దర్శించుకున్న ప్రముఖులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో హైకోర్టు జడ్జ్ జస్టిస్ ప్రియదర్శిని కుటుంబ సమేతంగా స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. ప్రత్యేక ఏర్పాట్లు నడుమ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వీరికి వేద పండితులచే వేద ఆశీర్వచనం ఆలయ అర్చకులు అందజేశారు. అలాగే వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో భాస్కరరావు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

8లో

## యాదాద్రి దేవస్థానం సిబ్బంది పదవీ విరమణ


సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని దేవరకొండ డివిజన్, గుడిపల్లి, నకిరేకల్, తిప్పర్తి, నార్కట్‌పల్లి, చిట్యాల, గుర్రంపోడు, మాడ్గులపల్లి, వేములపల్లి, త్రిపురారం, హాలియా రూరల్, కనగల్.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట స్టాఫర్, సూర్యాపేట టౌన్, మఠంపల్లి, కోదాడ డివిజన్, హుజూర్‌నగర్ రూరల్, నేరేడుచర్ల రూరల్, ఆత్మకూరు (ఎస్).

యాదాద్రిభువనగిరి జిల్లాలోని చౌటుప్పల్, చౌటుప్పల్ టౌన్, ఆలేరు, మోటకొండూరు, బీబీనగర్ రూరల్, రామన్నపేట, భువనగిరి రూరల్ విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వడ్లకొండ రమేష్



రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామ మదర్ డైరీ పాల సంఘం నూతన చైర్మన్‌గా ఎన్నికైన వడ్లకొండ రమేష్ కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన రమేష్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అలాగే నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బుడిగె రేణుక, పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నేమిలమహేందర్ గౌడ్, మండల నాయకులు నేమిల కేదారి గౌడ్, గ్రామాశాఖ అధ్యక్షుడు బింగి రమేష్, యువజన విభాగం అధ్యక్షుడు ఇంజ నరేష్, ఒ.బి.సి. మండల అధ్యక్షుడు బొంత సుధాకర్, కలకుంట్ల సంపత్, పాండవుల బస్వరాజు, రసమల్ల శ్రీశైలం, చేర్యాల నాగయ్య బీదని, నరేందర్, గోలి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి ఫలితాల్లో

# 10/10 జీపీఏ సాధించిన విద్యార్థిని సన్మానించిన ప్రభుత్వ



రాజాపేట, మేజర్‌న్యూస్ ః మండలంలోని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కొంగరి రాకేష్ పదవి తరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. రఘునాథపురం గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొంగరి రాకేష్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థికి జిల్లా స్థాయి ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని, తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. భవిష్యత్తుల్లో అత్యుత్తమ ప్రతిభతో విజయ దిశలో కొనసాగాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బుడిగ రేణుక పెంటయ్య, కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్, బింగి రమేష్, బల్ల యాదేశ్, కలకుంట్ల సంపత్, కటకం గణేష్, బల్ల హరీష్, కటకం ప్రశాంత్, సామల పరమేష్, గోలి కిరణ్ పాల్గొన్నారు.

### 65 సంవత్సరాలు నిండిన

# అంగన్వాడీ టీచర్లు ఆయాల హాజరు బందు

### - ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లు అయాలకు జులై 1 నుండి విధులకు సంబందించి హాజరు ఇవ్వద్దు అని డైరెక్టర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నుండి ఉత్తర్వులు అందాయని మునుగోడు మండలం సిడిపిఓ కవిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి సర్వీస్ బెన్ఫిట్స్ కింద టీచర్లకు రూ.ఒక లక్ష, అయాలకు రూ.యాభై వేల ఇస్తూ అర్హులైన వారికి ఆసరా పెన్షన్ మంజూరు చేస్తుంది అని పేర్కొన్నారు. ఇట్టి ఉత్తర్వులు జూలై 1 నుండి అమలులోకి వస్తాయి అని తెలిపారు.

# కష్ట పడితే విజయం మనదే



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశలో కష్టపడితే విజయం సాధించడం ఖాయమని బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే ఆహ్వాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమ శిక్షణ సాధించాలనే తపన విద్యార్థులు ఉన్నత దశకు చేరుకుంటారన్నారు. ఇంటిర్మీడియట్‌తోపాటు అదనంగా ఢిఫెన్స్ కోర్సు అభ్యసించడం గొప్ప అవకాశమన్నారు. సమయపాలన పాటించినపుడే విజయం చేకూరుతుందన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ డాక్టర్ రాజకుమార్ బిసి సంక్షేమ అధికారి యాదయ్య, స్థానిక ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్, ఢిపెన్స్ చీప్ అకాడమీ రామకృష్ణ, ప్రిన్సిపాల్ అంజయ్య వైస్ ప్రిన్సిపాల్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గోర్ బంజారా జాతీయ సమ్మేళనానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



చందంపేట మేజర్ న్యూస్ః సోమవారం నాడు రవీంద్ర భారతిలో జరిగే గోర్ బంజారా జాతీయ సమ్మేళనానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌ని ఆహ్వానించిన లంబాడి హక్కుల పోరాట సమితి, బంజార సేవ సంఘ నాయకులు, లంబాడి స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ విద్యార్థి సంఘాలు ఉన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరడమైనది, ఈ కార్యక్రమంలో పాపా నాయక్, బాబురామ్ నాయక్, నాగేశ్వర్‌నాయక్, రాంసింగ్ నాయక్, లక్పతి నాయక్, రమేష్, శుభాష్ ఉన్నారు.

# సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య నాగు నాయక్



చివ్వెంల మేజర్ న్యూస్ః సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య నాగు నాయక్ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ సంఘం బాధ్యతలను జాతి గౌరవం ఖ్యాతి కోసం పనిచేస్తానని, ఈ బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్, సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు సైదా నాయక్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్, రాజశేఖర్, సందీప్, గాంధీ, బాలు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు సహాయం

### క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : తమ్మరబండపాలెంలోని సుందరయ్య కాలనీలో అగ్ని ప్రమాదంలో గుడిసె కోల్పోయిన మొగులయ్య, వీరమ్మ దంపతులకు క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు



అందజేశారు. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. మోజెస్, రాంబాబు, విజయలక్ష్మి, మాధవి, అశ్విని, వరలక్ష్మి, ప్రమీల పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన కార్మిక అధ్యక్షుడిగా శంకర్ నాయక్



కోదాడ, మేజర్ న్యూస్ : సేవాలాల్ సేన కార్మిక అధ్యక్షుడిగా బానోతు శంకర్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సేవాలాల్ సేన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సేన వ్యవస్థాపకుడు భూక్య సంజీవ నాయక్, రాష్ట్ర కన్వీనర్ మాళోతు సైదా నాయక్ లు శంకర్ నాయక్‌ను సన్మానించారు. శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ ?

### గ్రామ శాఖ అధ్యక్షుడికి దక్కని పరామర్శ



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎక్కడ ఉన్నారో తనకు తెలియడం లేదని ఆ పార్టీ దోరకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి వీరబాబు ప్రశ్నిస్తున్నాడు. తాను రోడ్డు ప్రమాదానికి గురై, ఆర్థిక స్థోమత లేక గ్రామంలో ఆర్ఎంపీ వద్ద చికిత్స తీసుకుంటున్నట్లు పేర్కొన్నాడు. తాను గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్‌లో ఉంటూ క్రమశిక్షణతో సేవలందించినట్లు తెలిపారు. ఎంపీటీసీగా పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినట్లు వివరించాడు. ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం తాను పనిచేసినట్లు తెలిపాడు. పార్టీ కోసం సమయాన్ని, డబ్బును, శ్రమను ఖర్చు చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాయకులు ఇంత వరకు తనను పరామర్శించలేదన్నారు. నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాయకులు వీరబాబుకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ స్వర్ణగిరి దేవాలయంలో సహస్రనామార్చన

భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లాలోని జిల్లా కేంద్రంలో వెలసిన శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం వేదపండితులు స్వామి వారికి వేయి నామాలతో సహస్రనామార్చన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సహస్రనామార్చన కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యుత్తు ఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలో తుర్కగూడెంలో చోటు చేసుకుంది .స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కగూడెంనకు చెందిన దండు దుర్గయ్య రెండు ఎద్దులు ఉన్నాయి. ఆదివారం కురిసిన వర్షానికి విద్యుత్తు స్తంభం కరెంటు వైర్లు భూమికి తాకడంతో అక్కడే గడ్డి మేయుచున్న ఎద్దు కరెంటు సప్లై ఉన్న కారణంగా ఎద్దు కరెంట్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది.సుమారు దీని విలువ 80,000 ఉంటుందని తెలిపారు.దీంతో రైతు కన్నీరుమున్నీరు అయ్యారు. విషయం తెలుసుకున్న మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న సంఘటన స్థలానికి వెళ్లి బాధితుని పరామర్శించి ఓదార్చారు.వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే విద్యుత్ అధికారులు గ్రామాల్లో అక్కడక్కడ ప్రమాద కరంగా ఉన్నా స్తంభాలు మార్చాలన్నారు. తక్షణమే గ్రామాలలో ఉన్న పాత విద్యుత్తు స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు.అక్కడక్కడ కరెంటు తీగలకు చెట్లు ఆనుకొని కూడా మూగ జీవాలు ప్రాణాలు పోతున్నాయని అని అవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి కరెంటు బోర్ల కింద ఉన్న చెట్లను మరియు పాత విద్యుత్తు స్తంభాలను మార్చాలని కోరారు.

# మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులకు ధన్యవాదాలు

## ఇస్లాం మతస్తుల సమావేశం



కోదాడ, మేజర్ న్యూస్ : మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులకు ఇస్లాం మతస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఇస్లాం మతస్తుల కోసం షాదీఖానా నిర్మించే నిమిత్తం మంత్రి ఉత్తమ్ రూ.3 కోట్లు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లక్ష్మీపురం బండ వద్ద ప్రభుత్వ స్థలంలో మంత్రి ఉత్తమ్‌తో శంకుస్థాపన చేయించాలని నిర్ణయించారు. ఇస్లాం మతస్తులు బషీర్, ఫయాజ్, ఎస్‌దాని, ఖాజా, ఎజాజ్, ముస్తఫా, బాబా, అలీ, ఖలీల్, షరీఫ్, జాకీర్, మహమ్మద్ పాల్గొన్నారు.

# గోర్ బంజారా జాతీయ సమ్మేళనానికి తరలి రావాలి

## లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ధరావత్ భిక్షం నాయక్

చివ్వెంల మేజర్ న్యూస్ః రవీంద్ర భారతిలో జరిగే గోర్ బంజారా సమ్మేళనంను రాష్ట్రంలోని బంజారా సమాజము, ప్రజలు, భారీ ఎత్తున పాల్గొనాలని లంబాడి ప్రజలు గోర్ ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా భారతీ తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ధరావత్ భిక్షం నాయక్ కోరారు. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గోర్బోలి భాషను చేర్చాలని అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని పంపాలని ప్రధానం డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని గిరిజన, నిరుద్యోగుల, ఉద్యోగుల, విద్యాసంస్థల, రైతులు, రైతు కూలీల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వివిధ శాఖల మంత్రులు, గిరిజన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కూలీలు భారీ ఎత్తులో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఎస్‌జిటి పోస్టులు అన్ని చూపించాలి

## సుంకరి బిక్షము గౌడ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వెబ్ ఆప్షన్ ద్వారా జరుగుతున్న ఎస్‌జిటి కౌన్సెలింగ్ లో అన్ని ఖాళీలు చూపించాలని, అప్షన్ ఇచ్చుకోవడం కోసం రెండు రోజులు సమయం ఇవ్వాలని పిఆర్‌టియు తెలంగాణా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా డిఇఓ కార్యాలయాల ముందు జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్లగొండ జిల్లా డిఇఓ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్‌జిటి ఉపాద్యాయులు అంటే అందరికీ చులకన భావం ఏర్పడింది అని అవేదన వ్యక్తం చేశారు. వారు అసలు టీచర్స్ నే కారు అన్న భావం తో అధికారులు చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60,000 మంది హైలి క్వాలిఫికేషన్‌తో ఉండి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నారనీ వారు ఎన్నో ఉన్నత చదువుల డిగ్రీలు ఉన్న ప్రమోషన్ కు నోచుకోలేక పోయారన్నారు.గత 317 జిఓ అమలు అయ్యే క్రమం నుండి ఈ రోజు బదిలీ కౌన్సెలింగ్‌లో అన్ని ఖాళీలు చూపకుండా ఉండటం వరకు వివక్ష కు గురి చేయడమేనని వాపోయారు. శనివారం రాత్రి 11 గంటల వరకు చూపించిన అన్ని ఖాళీలు వెబ్ ఆప్షన్ ఓపెన్ అయ్యేటప్పటికి యెటు మాయ మయ్యాయి అన్నారు.అధికారులను నిలదీస్తే చావు కబురు చల్లగా చెప్పినట్టు మీకు రేషనలైజేషన్ జరిగింది అని చెబుతున్నారన్నారు ఇది చాలా బాధాకరమైన విషయం.గౌరవ ముఖ్యమంత్రి ప్రతి గ్రామ పంచాయితీ లో పాఠశాల ఉండవలసిందే అందులో మినిమం ఇద్దరు ఉపాద్యాయులు ఉండాల్సిందే ఆని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి నీ నేను తీసుకుంటా నని చెప్పాడు...కానీ వారు చెప్పిన దానికి పూర్తిగా విరుద్ధంగా జరుగుతుంది అన్నారు.సింగిల్ టీచర్ స్కూల్ ఉండే విధంగా, సుమారు 40 మంది ఉపాద్యాయులు ఉన్నా సరే ఇద్దరే టీచర్స్ ఉండాలి అని ఎస్‌జిటి వెబ్ కౌన్సెలింగ్‌లో సుమారు 30% ఖాళీలు కోత విధించారు. ఇది ప్రభుత్వానికి తగదు అని, వాటిని వెంటనే సవరించి అన్ని ఖాళీలు చూపించి, సుమారు 35,000ల మంది ఉపాద్యాయులు ఒకే రోజు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవడం కష్టం కాబట్టి రెండు రోజులు ఐనా దానిని పొడిగించాలని కోరారు. వీరితో పాటు నల్లగొండ జిల్లా పిఆర్‌టియు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, టియుపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీరాములు, బిసిటియు జిల్లా అధ్యక్షుడు కొన్నె శంకర్ గౌడ్, టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్మి నారాయణ యాదవ్, టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, పిఇటి జిల్లా ప్రధనకార్యదర్శి తాళ్ళ శ్రీను, పిఆర్‌టియు తెలంగాణ పలు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సాగు చేసే రైతుల భూములకే రైతు భరోసా ఇవ్వాలి



పాలకవీడు మేజర్ న్యూస్ః పాలకవీడు మండలంలో రైతు భరోసా అమలుపై రైతుల అభిప్రాయ సేకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం కార్యాలయం నందు సర్వసభ్య మహాజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతు బంధు కేవలం వ్యవసాయం సాగు చేసే రైతుల భూములకు రైతు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పిఎసిఎస్ సిఈఓ వెంకటరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్, వెంకటేష్, శారద, రైతులు పాల్గొన్నారు.

# సుప్రభాత సేవ అనంతరం భక్తులు గోవృష్ట దర్శనం

భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని ప్రముఖ శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆదివారం సుప్రభాత అనంతరం భక్తులు గోవృష్ట దర్శనం చేసుకున్నారు.



వేదాలు చెప్పుతున్న ప్రకారం సమస్త బ్రహ్మాది దేవతలు సృష్టిలో ఉండే 33 కోట్ల దేవతలు గోస్వరూపంలో ఉంటారని భావిస్తూ భక్తులు గివృష్ట దర్శనం చుసుకుం టున్నారు. స్వామి హృదయ స్దానంలో ఉండే లక్ష్మీ స్దానం గోవృష్ట దర్శనం ద్వారా సాక్షాత్తుగా అమ్మవారిని చూసిన ప్రీతి కలుగుతుందని భావిస్తారు. ఈ కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యలో హజరైనారు.

# అబివృద్ధి పనులకు శంకుస్దాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్



భువనగిరి (ఆలేరు)మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని మంతపురి గ్రామములో జిల్లా పరిషత్ నిధుల నుండి నిర్మించిన నల్ల పోచమ్మ టెంపుల్ కల్వర్ట్ ప్రారంబోత్సవం మరియు గౌడ సంఘం భవనం ప్రహరీ గోడ నిర్మాణంనకు శంకుస్దాపనను ఆలేరు మాజీ ఎమ్మెల్యే మరియు జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ కుడుదుల నగేష్ శంకుస్దాపన మరియు ప్రారంబోత్పవం నిర్వహించారు.

# ఏకగ్రీవంగా పాల సంఘం చైర్మన్‌గా రణమల్ల మహేందర్ రెడ్డి ఎన్నిక



గుండాల, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని పెద్దపడిశాల మదర్ డైరీ పాల సంఘం చైర్మన్‌గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రణమల్ల మహేందర్ రెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పాల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, రైతులకు పాల బిల్లులు సకాలంలో అందేవిధంగా చర్యలు తీసుకుంటానని, రైతులకు కావలసిన దానను మందులను అందేవిధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9 మంది డైరెక్టర్లు, రణమల్ల సోమిరెడ్డి, రణమల్ల కృష్ణారెడ్డి, ననువాస్ సోమయ్య, గడ్డం దుర్గయ్య, బుర్ర మల్లయ్య, జక్కుల శ్రీను, బొడ్డు పుల్లయ్య, తోట సోమయ్య శాకాపురం యాదయ్య, పాల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ యువజన సంఘం ఆర్థిక సహాయం

నడిగూడెం, మేజర్ న్యూస్ : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన నర్సయ్య ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి జై భీమ్ యువజన సంఘం 25 కేజీల బియ్యం, రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. జై భీమ్ యువజన సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.



సూర్య



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు కౌలు రైతులకు 15వేల రూపాయలు ఇస్తామన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు కౌలు రైతులకు 15 వేల రూపాయలు ఇల్లు లేని వ్యవసాయ పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీలను తక్షణమే నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని పేదలను కౌలు రైతులను ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలను తెల్ల రేషన్ కార్డు లేని వారిని పింఛన్లకు అర్హత కలిగిన వాళ్లను ఇప్పటివరకు గుర్తించకపోవడం ఆందోళన కలిగిస్తుందని తెలియజేశారు లబ్ధిదారులను గుర్తించకుండా సంక్షేమ పథకాలను ఎట్లా అమలు చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కట్టి పడవుగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే ఇండ్లు లేని పేదలకు పంచాలని అలాగేప్రభుత్వ భూములను పేదలకు పంచాలని లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల ఆక్రమణకు సిద్ధపడతామని తెలిపారు. రెండు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను సవరించాల్సి ఉన్న 2012 నుండి కేసీఆర్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో సవరించలేదని దీని మూలంగా రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ కార్మికులు ఆర్థికంగా నష్టపోయారని తెలియజేశారు తెలంగాణ ప్రభుత్వం వెంటనే వేతన జీవోను సవరించి గ్రామాల్లో రెవిన్యూ సభలు నిర్వహించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు వ్యవసాయ రంగంలో అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలాది కుటుంబాలకు జీవనాధారంగా మారిన సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ చేయాలని ప్రయత్నిస్తుందని వెంటనే సింగరేణి ప్రైవేటీకరణను ఆపి లేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి ప్రైవేటీకరణ అయితే వేలాది కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో పాటు చౌక ధరకు అమ్మివేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న దుస్థితి భారతావనిలో నెలకొన్నదని విమర్శించారు. పెట్టుబడిదారులకు వత్తాసు పలికి వేల కోట్ల రూపాయలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ కుట్రలో భాగంగా సింగరేణి కర్మగారం ప్రైవేటీకరణ చేయాలని, చూస్తున్నాడని మోడీ నిర్ణయం పై రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రం పై సింగనేని రక్షణ కోసం పోరాడాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, కత్తుల లింగస్వామి, మన్నే బిక్షం, చింతపల్లి లోర్దు మారయ్య, బొడ్డు బాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ భూములు ముందు భూపాల్ రెడ్డి ఉన్నాడు

## కంచర్ల భూపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బైపాస్ రోడ్ బాధితులు ఎవరూ అధైర్య పడవద్దని, మీ భూముల ముందు ఈ భూపాలుడు ఉన్నాడని గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల మృతి చెందిన మినుకూరి శ్యాంసుందర్ హఠాన్మరణం చాలా దురదృష్టకరమని ఇది కచ్చితంగా ప్రభుత్వ హత్యే అని ఆయన దుయ్యబట్టారు. బైపాస్ రోడ్ కారణంగా తమ భూమిని లాక్కుంటున్నారనే ఆవేదనతో గుండెపోటుతో మృతి చెందిన మినుకూరి శ్యాంసుందర్ రెడ్డి గారి చిత్ర పటానికి నివాళులర్పించి, అనంతరం మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, మెరుగు గోపి, రాజిరెడ్డి బాధితులు కుక్కల వెంకట్ రెడ్డి, వెంకన్న, రాజేష్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, సుధాకర్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం

## రాష్ట్ర కన్వీనర్‌గా సైదా నాయక్    కో - కన్వీనర్ బానోతు హుస్సేన్ నాయక్

## జిల్లా అధ్యక్షుడిగా ధారావత్ రవీందర్ నాయక్








కోదాడ, మేజర్ న్యూస్ : గిరిజనుల సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యమని రాష్ట్ర కన్వీనర్ మాళోతు సైదా నాయక్, కో - కన్వీనర్ బానోతు హుస్సేన్ నాయక్, రాజేష్ నాయక్ అన్నారు. కోదాడలో ఏర్పాటుచేసిన జిల్లా సదస్సు, నూతన జిల్లా కమిటీ ఏర్పాటులో వారు మాట్లాడారు. ప్రతి గిరిజన బిడ్డ సేవాలాల్ మహరాజ్ ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. మన తండాలో మన రాజ్యం రావాలంటే సేవాలాల్ మహరాజ్ బాటలో పయనించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి హక్కులు గిరిజనులకే దక్కేలా ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలన్నారు. జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ధారావత్ రవీందర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్యా నాగు నాయక్, ఉపాధ్యక్షుడిగా భూక్యా శోభన్, అధికార ప్రతినిధిగా గుగులోతు చందు నాయక్, కార్యదర్శిగా లూనావత్ రవీందర్, సహాయ కార్యదర్శిగా సక్రంలు ఎన్నికయ్యారు. పద్మబాయి, బాలాజీ నాయక్, బలరాం నాయక్, శ్రీనివాస నాయక్, బాలాజీ నాయక్, నాగు నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## 9వ వార్డులో నీలిమా ఆసుపత్రి ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

## - కౌన్సిలర్ నల్లమాస సుమ వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్‌న్యూస్ః వర్షా కాలంలో ప్రారంబం కావడంతో,సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్న ముందు జాగ్రత్తగా భువనగిరి పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ నల్లమాస సుమ వెంకటేశ్వర్లు నీలిమా ఆసుపత్రి ఆధ్వర్యంలో వార్డులోని ఎల్‌బి నగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరంను ఆదివారం ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరంను కౌన్సిలర్ ప్రారంబించి మాటలాడుతు ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు చేయడానికి ముందుకు వచ్చిన నీలిమా ఆసుపత్రి యాజమాన్యంనకు వార్డు ప్రజల తరుపున ధన్యవాధంలు తెల్పారు.అనంతరం వార్డులోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా మందుల పంపిణి చేసారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో నీలిమా ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ భరత్ రెడ్డి కార్యక్రమములో రంగ బాలకృష్ణ,కందారి నాగరాజు,నమోజు రాజు,భరత్ యూత్ సభ్యులు పాల్గోన్నారు.

# జైన్ దేవాలయంను సందర్శించిన ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కుడుదుల నగేష్

భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ఃఆలేరు మండల పరిదిలోని కొలనుపాకలోని ప్రముఖ దేవాలయం జైన్ దేవాలయంను ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగెష్ సందర్శించినారు.ఈ కార్యక్రమములో మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య,మథర్ డైరీ డైరెక్టర్ సోమిరెడ్డి,రాంప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.



# రైతు భరోసా అమలుపై ప్రజాభిప్రాయ సేకరణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో ఆదివారం రైతు భరోసా పథకం పై ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధ్యక్షురాలు నాగం జయసుధ సుధాకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులు రైతుబంధు పథకంలో మార్పులకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార ఆడిట్ అధికారి డిప్యూటీ రిజిస్ట్రార్ గజవెల్లి శ్రీనివాస్, ఏ ఆర్ అశోక్ కుమార్, సీనియర్ ఇన్స్‌పెక్టర్ రామచంద్రయ్య, సీఈఓ సంపేట వెంకన్న, ఏఈఓ లు,సంఘం డైరెక్టర్లు,సంఘ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా వెంటనే ఇవ్వాలి : ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసాని వెంటనే జమ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో నాగార్జునసాగర్ పార్టీ నియోజకవర్గ స్థాయి మండల కార్యదర్శిల జిల్లా కమిటీల సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర రైతు భరోసాను ఎకరాకు 5వేల నుండి 7500 వరకు పెంచుతామని మేము అధికారంలోకి రాగానే జమ చేస్తామని చెప్పారని అందుకోసం రైతు భరోసా పై విధివిధానాలు ప్రకటించి వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో విత్తనాలు ఎరువులు కూలీలు,దుక్కి దున్నడానికి ఇతర వ్యవసాయ పనులకు రైతులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్న విత్తనాలు ఎరువులు సకాలంలో అందడం లేదని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని వెంటనే చేసి కొత్తగా రుణాలు ఇవ్వాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజాసంపదైన బొగ్గు గనులను వేలం వేయడం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడమేనని వెంటనే బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిజెపి సర్కార్ రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కున్ రెడ్డి నాగిరెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ పార్టీని ప్రజా సమస్యల పై ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి జులై 8న నిడమనూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల విస్మరిస్తే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, అవుత సైదయ్య, మండల కార్యదర్శులు దుబ్బ రామచంద్రయ్య, దైద శ్రీను మండల నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, వేములకొండ పుల్లయ్య, జె రవి నాయక్, పి.వెంకన్న పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి, కనుముకుల, దంతూరు, దోతిగూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆదివారము జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ వారిని పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, ఎంపీడీవో భాస్కర్, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ఎంపీఓ మజీద్, స్పెషలాఫీసర్ స్వప్న, ఎంపీటీసీ చిల్లర జంగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ దుర్గం స్వప్న నరేష్ యాదవ్ ,కోట అంజిరెడ్డి, పగిళ్ల స్వప్న రామ్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు సిద్ధగోని అంజయ్య, ఉపాధ్యక్షుడు ఉడుతల బాలరాజు, నాయకులు సిద్ధగోని లింగస్వామి, కుమార్, శ్రీశైలం, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనము మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని బిజే గార్డెన్‌లో నిర్వహించారు. గోడకొండ్ల గ్రామపంచాయతి, మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని జడ్.పి.హెచ్.ఎస్. 2005-2006 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం అందరు కలిసి ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ అనంత రామారావు, ప్రభాకర్ రెడ్డి, బుచ్చయ్య, రేణుక మేడం, అన్వర్, జమదగ్ని, కమలాదేవి మేడం, శివరామకృష్ణ, పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** పిఎ పల్లి మండల పరిధిలో ఆదివారం రోజున అజ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2009-2010 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు వారి పాఠశాల అనుభవాలు ఉపాధ్యాయుల బోధన పద్ధతులు, సామాజిక స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత అందరం ఒకే చోట ఈ విధంగా కలవటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఆంగ్ల ఉపాధ్యాయురాలు దీవంతలు పాల్గొన్నారు. సామాజిక బాధ్యతను కలిగి ప్రభుత్వ బడులను తమ యొక్క సహాయ, సహకారాలతో బలోపేతం చేయాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయటంలో రమావత్ శ్రీను, రమావత్ రాజేష్, అంజి. రవితేజ, జలంధర్ శ్రీను, వినోద్, మాలిక్ శిరీష్, హరేంద్రు చారి, కల్పన, రజిత, మానస పాల్గొన్నారు.



# ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డికి పదవీ విరమణ వీడ్కోలు



మర్రిగూడ మేజర్ న్యూస్: సమాజంలో బాధ్యత కలిగిన పోలీసు ఉద్యోగాన్ని సాధించి ప్రజల రక్షణ కోసం పని చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో మేమున్నామంటూ పోలీసులు ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రజలకు మరింత చేరువై ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. అలా తన పదవీకాలంలో ఉన్నతాధికారుల ప్రశంసలు ప్రజల మన్ననలు పొందిన ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి తన ఉద్యోగ బాధ్యతలకు నేటితో గుడ్ బై చెప్తున్న సందర్భంలో మర్రిగూడ పోలీస్ స్టేషన్లో ఎస్సై రంగారెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కానిస్టేబుల్‌గా తన ఉద్యోగ ప్రస్తానం ప్రారంభించి ఆయా స్టేషన్లో విధులు నిర్వహించి తనదైన శైలిలో వెంకటేశ్వర రెడ్డి ప్రజలకు చేరువైనట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎస్ఐ రంగారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎస్సై లచ్చిరెడ్డి, చింతపల్లి ఎస్ఐ యాదయ్య, సిబ్బంది శంకర్ రెడ్డి, సత్యనారాయణ, సైదులు, యాదయ్య, రవి, కిరణ్, భూషన్, రమేష్, వహీద్, శ్రీనివాస్, తదిరులు పాల్గొన్నారు.

సూర్య



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




వలిగొండ, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో 1988-1989 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ పాఠశాల టేకుల సోమవారంలో తమకు విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని సన్మానించడం జరిగింది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అంతేకాకుండా తాము చదువుకున్న స్కూలుకు ఏదైనా సహాయం చేయాలని స్కూల్‌లో వాటర్ ప్లాంట్ రిపేరింగ్‌కై సుమారుగా 25 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో నాడు విద్య నేర్పిన గురువులు రంగయ్య, ప్రవీణ్ కుమార్, అశోక్ రావు, సంజీవరాణి, అల్లి షరీఫ్, లక్ష్మణచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని రెడ్లపాక గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పొన్నం పరమేష్ జువ్వగాని మధు కుటుంబాలకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి సౌజన్యంతో ఒక్కక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున 10 వేల రూపాయల అందజేశారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో కోమల్ల మారయ్య మృతి చెందడంతో ఆయన దశదినకర్మకు క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నోముల మల్లేష్, కందుల శ్రీను, కందుల మహేష్, గాడిపల్లి యాదయ్య, జువ్వగాని నారాయణ, జువ్వగాని మహేష్, బోదాసు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది. మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిస్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి.

# "పౌల్ హర్రీస్ ఫెల్లో "గుర్తింపు పత్రంను స్వీకరిస్తున్న సద్ది వెంకట్ రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ః చెస్తున్న సేవలుకు గాను భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త,వివేరా హోటల్స్ అధినేత సద్ది వెంకట్ రెడ్డి "పౌల్ హర్రీస్ ఫెల్లో" గుర్తింపు పత్రంను దిడ్డి బాలాజీ చేతుల మీదగా ఆదివారం అందుకున్నారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ గవర్నర్ కొక్కలకొండ నిమ్మయ్య,డా॥ఎంపల్ల బుచ్చిరెడ్డి, అధ్యక్షులు ఫకీర్ కొండల్‌రెడ్డి,డైరెక్టర్ డా॥పి.సుమంత్‌రెడ్డి,కోశాధికారి గుమ్ముల మల్లేశం, రోటరి క్లబ్ బస్ భువనగిరి సెంట్రల్.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల తరగతి గదికి శంకుస్దాపన చేసిన మాజీ ఎమ్మెల్యే



భువనగిరి(ఆలేరు), మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని గొలనకొండ గ్రామములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదికి (స్లాబ్)ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ శంకుస్దాపన చేసారు.అదేవిదంగా తూర్పుగూడెం గ్రామములో చెపట్టిన కల్వర్టు నిర్మాణానికి కూడ శంకుస్దాపన చేసారు.ఈ కార్యక్రమములో గొలనకొండ గ్రామశాఖ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి,ఆలేరు మండల కో-అప్షన్ సభ్యులు గౌస్,ఆలేరు నియోజక వర్గ యువజన కాంగ్రేస్ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్,కాంగ్రేస్ నాయకులు సురేందర్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,నాగార్జున రెడ్డి,రసూల్‌ఖాన్,రత్నాకర్,పంచాయితీరాజ్ ఏఈ నవ్య,వర్క్ ఇన్స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## ఆనంతారం – హనుమాపురం

# కల్వర్టు రిపేరు కొరకు నిధులు మంజూరు

భువనగిరి, మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని ఆనంతారం నుండి హనుమాపురం వరకు ఉన్న కల్వర్టుల రిపేరు కొరకు జెఢ్పి ఫండ్ నుండి రూ॥9,50,000 నిధులు మంజూరు అయినాయి.అదేవిధంగా ఆనంతరం గ్రామములోని జడ్‌పిటిసి బీరు మల్లయ్య నిధుల నుండి రూ॥4,45,000 బీరప్ప గుడి వద్ద సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు అయిన సందర్బంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,జడ్‌పిటిసి బీరు మల్లయ్య,బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ,ఎంపిటిసి సామల వెంకటేశ్,పిఎసిఎస్ డైరెక్టర్ ఎడ్ల సత్తిరెడ్డి పాల్గోని శంకుస్దాపన చేసారు.ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ మల్లిఖార్జున్,గుమ్మడి సురేందర్‌రెరెడ్డి,బొట్టు మల్లేశం,పల్లెపాటి హరిబాబు,కళ్ళెం సుజాత పాల్గోన్నారు.



# ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి శ్రేణులు



చండూర్ మేజర్ న్యూస్ః నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయిన తర్వాత ఆదివారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ పేద మధ్యతరగతి కుటుంబాల సంక్షేమ పథకాల మన్ కి బాత్ మొదటి కార్యక్రమాన్ని చండూరు పట్టణ అధ్యక్షుడు తమ యొక్క నివాసంలో ప్రధానమంత్రి మన్ కి బాత్, ప్రసార కార్యక్రమాన్ని వీక్షించిన భాజాపా నాయకులు, పందుల సత్యంగౌడ్, కోమటి వీరేశం, రావిరాల శ్రీనివాసులు, రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ బోడ ఆంజనేయులు గౌడ్, దూస గణేష్, రావిరాల ఓంకారం, దోటి కిరణ్ యాదవ్, తిరందాసు నరసింహ, దోటి నవీన్, దొంతలగోని ఆంజనేయులు, తదితరులు వీక్షించారు.

# ఎస్సై నందులాల్ పదవీ విరమణ

## సత్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ నందులాల్ పోలీస్ శాఖలో వివిధ హోదాలలో పని చేసి ఎస్సైగా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆదివారం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఎస్సై నందులాల్‌ని శాలువా కప్పి, పూలమాలతో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ టౌన్ సిఐ నర్సింహులు, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, నాయిని మాధవరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ పాప నాయక్, మాజీ సర్పంచ్ లక్పతి, శుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న ఆర్టీసి కార్మికులను సన్మానించిన ఎమ్మెల్యే





దేవరకొండ, మేజర్ న్యూస్ : దేవరకొండ పట్టణంలని ఆర్టీసి డిపోలో ఏర్పాటు చేసిన ఆర్టీసి కార్మికుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని, ఆర్టీసి కార్మికులను శాలువా కప్పి, పూలమాలతో సత్కరించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది, పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, నాయిని మాధవ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 30,000 విత్తనాలు చల్లిన ప్రకతి ప్రేమికుడు

## స్వచ్ఛంద సేవకుడు ఆవిరింఢ్ల సందీప్ కుమార్



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ చెందిన ఆవిరింఢ్ల సందీప్ కుమార్ మిర్యాలగూడ మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తూ ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ దానిలో భాగంగా ఈ సంవత్సరంలో ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతున్నందున దాన్ని తగ్గించేందుకు అవిరేండ్ల సందీప్ కుమార్ బృందం లక్ష విత్తనాలు నాటాలని సంకల్పంతో రోజు అవంతిపురం గుట్టమీద ఒకే రోజు 30 వేల విత్తనాలను వెదజల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవిరెండ్ల సందీప్ కుమార్ బృందం పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్యం అస్తవ్యస్తం



నిడమనూర్ మేజర్ న్యూస్ః మండలంలోని దాదాపుగా అన్ని గ్రామాలలో పారిశుద్య, పనులు ఎక్కడికి అక్కడ పేరుకుపోయి అస్తవ్యస్తంగా తయారయ్యారని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్‌లు ఆరోపించారు. శనివారం పలు గ్రామాలలో వారు పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొన్న సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనాధికారులు శాఖ పరమైన విధుల వల్ల గ్రామాలలో సమస్యలపై కేంద్రీకరించలేకపోతున్నారన్నారు. గ్రామాలలో సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోతున్నాయని, పారిశుద్య పనులు, వీధి దీపాలు, మంచినీటి సమస్యలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక గ్రామాలలో మంచినీటి కొరత తీవ్రంగా ఉందని, వీధిదీపాలు రావట్లేదని, చెత్త పేరుకుపోయి మురికి కాలువల వల్ల దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకున్న వారేలేరన్నారు. గ్రామాలలో తీవ్రంగా ఉన్న మంచి నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వర్షాకాలం ప్రారంభమవుతున్న సందర్భంగా రోడ్ల వెంట చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు.త ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కుంచం శేఖర్, నింజమూరి శివ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్

## అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచన

## ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలకు వీడ్కోలు, ఆత్మీయ సన్మాన సభ



నూతనకల్, మేజర్‌న్యూస్ : అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, అలాంటప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రతి అధికారి పనిచేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆయా శాఖల అధికారులందరూ తమ తమ నివేదికలను చదివి వినిపించగా ఆయా అధికారులను మండలంలోని గ్రామాలలో జరిగిన, జరుగుతున్న, జరగనున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి నివేదికలను మళ్లీ జరగబోయే సర్వసభ్య సమావేశంలో విధిగా సమర్పించాలని ఆదేశించారు. అనంతరం ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకోబోతున్న ఎంపీపీ,జడ్పిటిసి, ఎంపీటీసీలను మండల అభివృద్ధి అధికారి సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీడ్కోలు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, మండల తహసిల్దార్ శ్రీనివాసరావు,ఏపీఓ శ్రీరాములు, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి దేవస్థానం సిబ్బంది పదవీ విరమణ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం నందు పదవి విరమణ చేస్తున్న సిబ్బంది.ఎస్బిఐ మురళి సహాయక పాచకులు, సముద్రాల శ్రీనివాసులు సహాయ పాచకులు, చుక్కల పెంటయ్య తోటమాలి, బిట్టు వీరమ్మ స్వీపర్ పదవి విరమణ గావించబడ్డారు. దేవస్థాన యూనియన్, దేవస్థాన అధికారులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యనిర్వహణ అధికారి మరియు దేవస్థాన అర్చకులు, ఇంజనీరింగ్ విభాగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారులు, మరియు యావత్ మంది సిబ్బంది పాల్గొని వారి దంపతులకు శాలువా, పూలమాలతో సన్మానించారు.



# పదోన్నతి పొందిన పూల నాగయ్యను సన్మానించిన ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : క్రీడా రంగానికి వన్నెతెచ్చిన ఘనత పూల నాగయ్యదని ప్రభుత్వం నుంచి ఇప్పుడు ప్రమోషన్ రావచ్చు కానీ ప్రజలలో ఎప్పుడో ప్రమోషన్ ఆయనకు వచ్చిందని ఎంతో మంది క్రీడాకారులను తయారుచేసిన ఘనత పూల నాగయ్యదని ఆ స్వామివారి ఆశీస్సులతో మరింత మంది క్రీడాకారులను తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు చెందిన పిఈటి పూల నాగయ్యకు ఫిజికల్ డైరెక్టర్‌గా ప్రమోషన్ వచ్చి ఆలేరుకు బదిలీగా వచ్చిన సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు జరిగిన అభినందన కార్యక్రమంలో పూల నాగయ్య లక్ష్మి దంపతులను ఎమ్మెల్యే పూలమాల, శాలువాతో సన్మానం చేశారు. క్రీడా పోటీలకు సంబంధించి అనేక సందర్భాల్లో తన వద్దకు వచ్చి క్రీడాకారులకు కావలసిన వస్తువులు మాత్రమే అడిగాడు కానీ తన స్వార్థానికి ఏది నాగయ్య అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. నిస్వార్థపరుడు మట్టిలో మాణిక్యాలను తయారు చేసిన శిల్పి పూల నాగయ్యను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# మండల పెయింటింగ్ యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పెయింటింగ్ యూనియన్ కార్యవర్గ సభ్యులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వీరమల్ల యాదగిరి తెలిపారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా పోలేపాక శ్రీను,కోశాధికారిగా ఇరుగు రమేష్ లను,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. మాపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి సంఘ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తామని వారు తెలిపారు.



# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

## - ఊరంతా ఒక్కటే నల్లా - పేరుకే ఇంటింటికి నల్లాలు

## - 5 సంవత్సరాలుగా బిందెడు నీళ్లను పట్టుకోని మహిళలు

## - నల్లాను బందు చేయకుండా రాయితో గట్టిగా కొట్టిన ఆకతాయిలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామంలో మిషన్ భగీరథ నల్లాలు ప్రతి ఇంటికి ఉన్నా కానీ అవి పేరుకే దర్శనమిస్తున్నాయి. గత 5 ఐదు సంవత్సరాలుగా బిందెడు నీళ్లను మహిళలు పట్టుకోలేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మండలంలో ఏ గ్రామంలో లేని సమస్య ఒక్క సింగారం గ్రామంలోనే ఎందుకు ఉన్నదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికే ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు అందుతున్నాయి. కానీ సింగారం గ్రామంలో మాత్రం గ్రామస్తులందరికీ ఒక్కటే నల్లా మిషన్ భగీరథ నీళ్లు అందిస్తున్నది. రోజంతా పొద్దస్తమానం పనులు ముగించుకొని రైతులు, మహిళలు ఇంటికి వచ్చేసరికి మిషన్ భగీరథ నీళ్ల కోసం ఆ నల్లా దగ్గరికి వెళ్ళవలసిందే .రాత్రనక ,పగలనక వృద్ధులు ,గృహిణులు ప్రతి రోజూ భగీరథ నీళ్ల కోసం ఉన్న ఏకైక నల్లా దగ్గరికి వెళ్లి పట్టుకొని రావాల్సిందే.అటువంటి నల్లా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వృథా గా పోస్తున్నది.నల్లాను బందు చేద్దామంటే నల్లా ఎటు తిరగకపోవడం గమనార్హం.ఇట్టి విషయంపై గ్రామ పంచాయతీ వాటర్ మెన్ ను వివరణ అడుగగా కొంత మంది ఆకతాయిలు రాయి తో కొడుతున్నారని చెబుతున్నారు.ఇప్పటికే 5 నల్లాలు పాడు చేయడం వలన కొత్తవి వేశామన్నారు. ఇప్పటికే సింగారం గ్రామంలో ఇంటింటికి నల్లా ద్వారా మిషన్ భగీరథ నీళ్లు రాక తీవ్ర విమర్శలు వస్తున్నాయి.ఉన్న ఒక్క నల్లా పాడు చేయడం పట్ల చాలా మంది గ్రామ ప్రజలు, మహిళలు భగ్గుమంటున్నారు. ఇకనైనా మండల అధికారులు పట్టించుకోని వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు ను అరికట్టి ఆకతాయిల పట్ల చర్య తీసుకొని నల్లాకు చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, గ్రామస్తులందరికి మిషన్ భగీరథ నీళ్లను అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో భక్తజన సందోహం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది.ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి.శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు.ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు ఒక గంట సమయం పడుతుంది.భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్,బస్ స్టాండ్ లో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఖజానా 45,08,650.

